# October - 2024

## సూర్య

www.suryaa.com

01 Oct 2024 - Page 3

### టమోటా ఆధారిత ఉత్పత్తులపై అవగాహన

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాస్ కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్ర విభాగం శాస్త్రవేత్త శ్రీలత ఆధ్వర్యంలో ఆర్కే బీబీపేట పంచాయతీలో ప్రథమ తరహా ప్రదర్శన క్షేత్ర ము అనే కార్యక్రమంలో మహిళలకు టమోటాలో విలువ జోడించి విలువ ఆధారిత ఉత్పత్తులు మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. టమోటాలు తక్కువ ధరలో ఎక్కువ దొరికే సీజనల్ నిల్వ ఉంచి వివిధ రకాల పదార్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిడీపిఓ కార్యకర్తలు సూపర్వైజర్లు మహిళలు పాల్గొన్నారు.



## ఈనాడు

epaper.eenadu.net

### వాణిజ్య పంటలపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న వ్యవసాయశాస్త్రవేత్త దివ్య

**ఏర్పేడు, న్యూస్‌టుడే:** డిమాండ్‌కు అనుగుణంగా రైతులు వాణిజ్య పంటల సాగుపై దృష్టిసారించాలని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త డా.దివ్య తెలిపారు. మండలంలోని పాపానాయుడుపేట రాస్ కార్యాలయంలో మంగళవారం రైతు రుణమేళా కార్యక్రమం నిర్వహించారు. కాలానుగుణంగా శాస్త్రీయ విధానంతో మార్పు చెందిన నూతన వంగడాలతో పంటలు సాగుచేయాలని సూచించారు. వరి, వేరుశెనగ, చెరకు, నూనె గింజలు, మినుములు, ఉలవలు కొత్తరకాలను వివరించారు. అనంతరం 81మంది రైతులకు రూ.45లక్షలు రుణాలు అందజేశారు. కార్యక్రమంలో బాలాజీరెడ్డి, వెంకట్‌కుమార్, మునేంద్ర, పార్థసారధి పాల్గొన్నారు.

Date : 09/10/2024 EditionName : ANDHRA PRADESH( TIRUPATI ) PageNo :

## సాక్షి

### పీఎం కిసాన్ నిధుల విడుదల

**–ఒక్కో రైతుకు రూ.2వేలు జమ**



పీఎం కిసాన్ ప్రత్యక్ష ప్రసారంలో శాస్త్రవేత్తలు, రైతులు

**తిరుపతి అర్బన్:** రబీ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు పెట్టుబడి నిధి కింద కేంద్ర ప్రభు త్వం పీఎం కిసాన్ పేరిట ఒక్కో రైతుకు రూ.2 వేల చొప్పున జమచేసింది. జిల్లాలో మొత్తం 1,38,804 మంది రైతులకు రూ.27.26 కోట్లు జమచేసినట్టు డీఏఓ ప్రసాద్‌రావు తెలిపారు. మొత్తం మూడు విడతల్లో(ఒక్కో విడతకు రూ.2వేలు చొప్పున) రూ.6 వేలు జమచేయాల్సి ఉంది. ఇందులో భాగంగా శనివారం ప్రధాని నరేంద్రమోదీ మహారాష్ట్రలోని వాసీం జిల్లా నుంచి ఈ పథకానికి చెందిన నిధులు విడుదల చేశారు. కార్యక్రమాన్ని ప్రత్యేక్ష ప్రసారం ద్వారా రైతులు వీక్షించడానికి వీలుగా తిరుపతిలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు శ్రీనివాసులు, సుధాకర్ అవకాశం కల్పించారు.

06/10/2024 | Tirupati(Tirupati District ) | Page : 9
Source : https://epaper.sakshi.com/

## వార్త

### రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రత్యక్ష ప్రసారం

**రేణిగుంట, అక్టోబరు 5 ప్రభాతవార్త:**

రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ చైతన్యపురం రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో భాగంగా 18వ విడత మహారాష్ట్ర వాసిం జిల్లాలో విడుదలైన నిధులకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు వీక్షించేలా ఏర్పాటు చేశారు. ఈ ప్రసారంలో భారతదేశ రైతులు అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి మోదీ ప్రసంగాన్ని వీక్షించారు. రైతుల ఖాతాల్లో 9.5 కోట్ల రూపాయల నుంచి 20 వేల కోట్ల రూపాయలు నిధులను విడుదల చేసినట్లు ప్రధానమంత్రి తెలియజేశారు. అనంతరం రాస్ కృషి విజ్ఞాన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త హెడ్ శ్రీనివాసులు పర్యవేక్షణలో శాస్త్రజ్ఞులు లత, సుధాకర్, దివ్య, రాముకుమార్ తదితరులు రైతులకు, విద్యార్థులకు పంటల సాగు పట్ల అనేక విషయాలను తెలియజేశారు. భారతదేశ అభివృద్ధి రైతులపై ఆధారపడి ఉందన్నారు. రైతులంతా వ్యవసాయ మెళుకువలు తెలుసుకుని నూతన వ్యవసాయ పద్ధతులను అవలంభిస్తూ మంచి దిగుబడులు సాధించి ఆర్థికంగా ఎదగాలని కోరారు.

Date: 06/10/2024, Edition: Tirupathi(Chittooru Dist), Page: 3
Source : https://epaper.vaartha.com/